నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

బుధవారం 27 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 27, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 8 PAGES


## వెన్నముద్ద కృష్ణుడిగా యాదగిరీశుడు

రాత్రి కాళీయమర్ధనుడి అలంకారంలో దర్శనమిచ్చిన స్వామి వారు

యాదగిరిగుట్టలో వైభవంగా అధ్యయనోత్సవాలు

8లో..

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయంలో అధ్యయనోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. మంగళ వారం నిత్య కైంకర్యాల అనంతరం అమ్మవారికి మార్గళి పూజల్లో భాగంగా 21వ పాశురాలను అర్చకులు, పారాయణందారులు పఠించారు. అనంతరం స్వామివారి అలంకార సేవలు ఆగమ శాస్త్రరీతిలో జరిగాయి. ఉదయం వెన్నముద్ద కృష్ణుడిగా యాదగిరీశుడు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి వేళ లక్ష్మీనరసింహ స్వామిని కాళీయ మర్ధనుడిగా అలంకరించి ఊరేగించారు. స్వామివారి సేవోత్సవంలో ఆలయ ప్రధానార్చకుడు నల్లన్‌థీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, అర్చక బృందం దివ్య ప్రబంధ పఠనం కొనసాగించారు.

*– యాదగిరిగుట్ట, డిసెంబర్ 26*



వెన్నముద్ద కృష్ణుడి అలంకారంలో లక్ష్మీనరసింహ స్వామి

# 'ప్రజా పాలన' పకడ్బందీగా నిర్వహించాలి

రేపటి నుంచి జనవరి 6 వరకు అన్ని గ్రామాలు, పట్టణాల్లో నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల

ఆరు గ్యారెంటీలకు సంబంధించి అందరి నుంచి దరఖాస్తులు

జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి

నల్లగొండలో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సన్నాహక సమావేశం




సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, వేదికపై జిల్లా మంత్రులు నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, బాలూనాయక్, వేముల వీరేశం, నలమాద పద్మావతి, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్‌రెడ్డి, మందుల సామేల్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే, నల్లగొండ, సూర్యాపేట ఇన్‌చార్జి కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్, సీహెచ్ ప్రియాంక, నల్లగొండ ఎస్పీ అపూర్వరావు

నల్లగొండ, డిసెంబర్ 26 : 'ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు అన్ని గ్రామాలు, పట్టణాల్లోని వార్డుల్లో ప్రజా పాలన సభలు నిర్వహించాలి. ఆరు గ్యారెంటీలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకునేలా బాధ్యతగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి.' అని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మినిస్టర్ తుమ్మల నాగేశ్వర్‌రావు అధికారులకు సూచించారు. నల్లగొండ పట్టణంలోని ఎంఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం జిల్లా మంత్రులు నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రజాపాలన కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి అధ్యక్షత వహించిన మంత్రి తుమ్మల మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ నెల 28నుంచి వచ్చే నెల 6వరకు

మిగతా 8లో...



భువనగిరి నుంచి బీబీనగర్ ఎయిమ్స్‌కు మందులు, శాంపిల్స్ తరలించేందుకు ఏర్పాటు చేసిన డ్రోన్

## భువనగిరి టు బీబీనగర్ ఎయిమ్స్

అత్యవసర సమయంలో మందులు, శాంపిల్స్ చేరవేతకు డ్రోన్ ఏర్పాటు

ట్రయల్ రన్ నిర్వహించిన ఎయిమ్స్ అధికారులు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 26 : అత్యవసర సమయంలో మందులు, వైద్య పరీక్షల కోసం సేకరించిన శాంపిల్స్‌ను తరలించేందుకు బీబీనగర్ ఎయిమ్స్ అధికారులు వినూత్న ఆలోచన

మిగతా 6లో...

వరంగల్, విజయవాడ హైవేలపై వాహనదారుల ఇక్కట్లు

దట్టంగా కురుస్తున్న మంచుతో జనం ఉక్కిరిబిక్కిరి

దగ్గరికొచ్చేదాకా కనిపించని వాహనాలు

రోడ్లపై వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం

మధ్య పేజీల్లో..

అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలకు అవకాశం

అత్యవసరమైతేనే నైట్ జర్నీ చేయాలని నిపుణుల సూచన

రానున్న పండుగల ప్రయాణాలూ కష్టమే..

ఆరోగ్యంపైనా తీవ్ర ప్రభావం చూపే ఛాన్స్

# పొగమంచుతో పైలం

ఉమ్మడి జిల్లాకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ

**వెన్నులో వణుకు పుట్టించే చలికి ఇప్పుడు పొగమంచు తోడైంది.** తెల్లవారుజాము నుంచి ఉదయం 9గంటల దాకా దట్టంగా మంచు కురుస్తున్నది. దాంతో జనాలు శ్వాస సంబంధ సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరోవైపు వాహన దారులకు తిప్పలు తప్పడం లేదు. పొగ మంచుతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు వాతావారణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించింది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో అత్యవసరమైతే తప్ప రాత్రి ప్రయాణాలు చేయకూడదని పోలీసులు సూచిస్తున్నారు. ఇక డిసెంబర్ 31, జనవరి 1, సంక్రాంతి పండుగలు ఉండటంతో జర్నీకి ఇబ్బందులు తప్పేలా లేవు. సోమవారం రాత్రి నుంచి మంగళ వారం ఉదయం వరకు యాదాద్రి భువనగిరిలో 12.7 డిగ్రీలు, నల్లగొండలో 13.8, సూర్యాపేటలో 16.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

*– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ)*



సూర్యాపేటలో పొగమంచులో లైట్లు వేసుకొని వెళ్తున్న వాహనాలు